

# డార్క్ అవెన్యూ

తేజారాణి తిరునగరి

# డార్క్ అవెన్యూ

by
Tejarani Tirunagari
(Serialised in Andhra Bhoomi Daily, sunday magazine)
tejarani.t@gmail.com

Price : Rs 60/-

First Edition : December 2019

Cover Page Concept
MANROBO CREATIONS

Cover Page
SREEKANTH

Copies available at
kinige.com
manrobocrations@gmail.com
www.manrobo.com

## ప్రారంభానికి ముందు

**ఎడతెరిపి లేకుండా వర్షం.వాతావరణశాఖ హెచ్చరికల జారీ...నగరం జలమయం...కుండపోతలో నగరం తడిసిపోయింది.విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.**

**వర్షం చీకటి అస్తవ్యస్తమైన జనజీవితం...వర్షం భయంతో జనం వీధుల్లోకి రావడం మానేశారు.టీవీల్లో వాతావరణ హెచ్చరికలు వస్తూనే వున్నాయి.విద్యుత్  సరఫరా కొన్ని ప్రాంతాల్లో నిలిచిపోవడం వల్ల  రేడియోలను ఆశ్రయించారు.స్మార్ట్ ఫోన్స్ లో ఎప్పటికప్పుడు  అప్ డేట్స్ తెలుసుకుంటున్నారు.**

***

ఇంకా పూర్తిగా రూపుదిద్దుకొని ఆ కాలనీలో ఓ మూలకు విసిరివేయబడ్డట్టు వున్న ఇల్లు.ఇటీవలే ఆ కాలనీలో ఇళ్ల నిర్మాణం మొదలైంది.ఇంకా చాలా ఇళ్ళు  నిర్మాణదశలోనే వున్నాయి.కొన్ని మొండి గోడలతో వున్నాయి.దూరం నుంచి చుస్తే ఆ కాలనీ హారర్ సినిమాలో సెట్ లా కనిపిస్తోంది.

చాలా తక్కువసంఖ్యలో వున్న ఇళ్లలో మరీ మూలగా వున్నా ఇల్లు అది . ఆ కాలనీలో కరెంట్ పోయింది.కానీని చీకటి చుట్టేసింది.ఒకానొక భయంకరమైన వాతావరణం.

***

"కరెంట్ పోయింది..." సంతోషంగా చెప్పింది క్యాండిల్ వెలిగిస్తూ సుమారు యాభైయేళ్ల వయసున్న ఆ మహిళ .

ఆమె మొహంలో సంతోషం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.కరెంట్ పోవడం ఆమెకు చాలా సంతోషాన్ని కలిగించిందని ఆమె మొహంలో సంతోషమే

చెప్పకనే చెబుతుంది.ఆ మహిళ పేరు  చంద్రకళ.ఆమె మొహంపాలిపోయి వుంది.ఎదో భయానికి గురవుతున్నట్టు వుంది.

"అవును ...కరెంట్ ఎప్పుడు పోతుందా అని ఎదురుచూస్తున్నాను...?" అంటూ ముప్పయేళ్ళున్న మరో మహిళ అంది.ఆమె పుస్తకాల ర్యాక్ దగ్గరికి వెళ్ళింది.అక్కడ వున్నా పాత దినపత్రికలని చేతిలోకి తీసుకుంది.ఆ న్యూస్ పేపర్ ను  ఆ ఇంటి కిటికీలకు అతికేస్తుంది...

ఆ మహిళ పేరు చంద్రప్రభ ...చాలా జాగ్రత్తగా కిటికీల మధ్య ఏ మాత్రం సందులు లేకుండా దినపత్రికలను అతికేస్తుంది.

పాతికేళ్ల వయసున్న ఇంకో అమ్మాయి టేబుల్ మీద వున్నా సెల్ ఫోన్ తీసింది.చుట్టూ చూసింది.తనను ఎవరూ గమనించడం లేదనే విషయం నిర్ధారించుకుంది.అయినా ఆమెలో చిన్న అనుమానం... సెల్ ఫోన్ తో బయటకు నడిచింది.బయట వర్షం పడుతూనే వుంది. బయట దృశ్యాలను షూట్ చేస్తుంది..అప్పుడపుడు తనను ఎవరైనా గమనిస్తున్నారా ని పరిశీలిస్తుంది.

ఆ అమ్మాయి పేరు  చంద్రప్రభ ...

ఆ చీకటిలో తమ  ఇంట్లోకి ప్రవేశించే శక్తులను గమనిస్తోంది.

ముప్పయేళ్ల వయసున్న మహిళ చంద్రప్రభ తన చేతిలో వున్న దినపత్రికలను చేతిలోకి తీసుకుని  ..వాటిని కిటికీలకు అతికిస్తుంది..మధ్య మధ్య అతికించిన పత్రికల్లో నుంచి సందులు కనిపించకుండా జాగ్రత్త పడుతుంది.చంద్రప్రభ  . చేతిలో వున్న ఆ పేపర్స్ లో కొన్నింటిలో ఒకవార్త కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది...

కొద్దికాలం క్రిందటి దినపత్రిక అది

"అంతుచిక్కని డార్క్ అవెన్యూ  రహస్యం..." అన్న హెడ్డింగ్ పెద్ద అక్షరాల్లో.

హెడ్డింగ్ కింద వార్త...డార్క్ అవెన్యూ ఫోటో...
ఆ ఫోటో ఆ ఇంటిదే...
ఆ ఇంట్లో వున్న ముగ్గురి ఫోటోలు
ఆ ఫొటోల్లో వున్నది
చంద్రకళ,చంద్రప్రభ,చంద్రలేఖ
తల్లీకూతుళ్లు.వాళ్ళు...

***

జంగానియా నగరానికి నూటముప్పై కిలోమీటర్ల దూరంలో వున్న ఒక ఆటవికప్రాంతం...అడవిమధ్యలో వున్న ఒక కుగ్రామం .... ఆటవిక ప్రాంతం వరకే బస్సు సౌకర్యం వుంది.అది దాటాక నడుచుకుంటూ వెళ్తారు ఆ అడవిలో వున్న జంగానియా జాతి ప్రజలు .

అక్కడ చిన్న చిన్న ఊళ్లు ఆ ఊళ్లలోని ప్రజలకు చాలామందికి కరెన్సీ నోట్లు ఎలా వుంటాయో తెలియదు.వాళ్ళ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొందరు దళారులు వాళ్లకు చిల్లరనాణెలు ఇస్తారు.

పుట్టతేనె ,కాయగూరలు పండిస్తారు.అక్కడ అరుదుగా రంగురాళ్లు దొరుకుతాయన్న ప్రచారం వుంది.వాటిని దళారులు వస్తుమారకంతో కొనుక్కుంటారన్న ప్రచారం కూడా వుంది.

ఈ ఊళ్లకు భిన్నంగా వుండే ప్రాంతం జంగానియా....హీబ్రోచీ భాషలో జంగానియా అంటే ఆత్మలు ప్రేతాత్మలు తిరిగేచోటు అని అర్థం.చిన్నచిన్న ఊళ్లలో వుండే ఆటవికులు సైతం జంగానియా వైపు కన్నెత్తి చూడరు...దూరంగా విసిరిపారేసినట్టు ఉంటుంది.ఆ ఊళ్ళో ఉండేవి పాడుబడిన ఇల్లు..మొండిగోడలు....సమాధులు..జంగానియాను చూడ్డానికి వచ్చిన వాళ్లలో చాలామంది ప్రమాదవశాత్తు చనిపోయారనే వార్త ప్రచారంలో వుంది.కానీ జంగానియాలో అడుగుపెట్టిన మరుక్షణమే

అక్కడ తిరిగే ప్రేతాత్మలు చంపేశాయని చాలా  మంది అంటారు.

టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక కూడా చేతబడులు  మీద బ్లాక్ మేజిక్ మీద నమకం వున్న వాళ్ళు ప్రతీ ఆదివారం అర్ధరాత్రి జంగానియాకు వస్తారు..ప్రాణాల మీద ఆశ వదులుకుని.

అక్కడ వున్నది మగవాళ్లే...చిన్న పిల్లాడు  కూడా చేతబడి చేస్తాడని  చుట్టుపక్కల వాళ్ళు చెప్పుకుంటారు.జంగానియాలో వున్న అతి పెద్ద వయస్సున్న వాళ్లలో తీశ్మార్ ఒక్కడు.అతని వయసు తొంభై తొమ్మిదేళ్లు.అయినా అతని గొంతులో ఒకవిధమైన తీవ్రత.

అమెరికా లాంటి అగ్రరాజ్యం దేశంలోనూ చేతబడులున్నాయన్న నమ్మకం వున్నా రోజుల్లో ప్రజలు చేతబడులు మూఢంగా నమ్మడంలో వింతేముంది.

తీశ్మార్ వయసు తొంభైతొమ్మిది..ఇంకా ఎక్కువే అంటారు కొందరు.పొడవాటిగడ్డం..ఎప్పుడూ ఎరగా వుండే కళ్ళు...ఆ  ప్రాంతంలో  దొరికే ఆకుపసర్లతో తయారయ్యే ఒక ద్రవపదార్థమే అతని ఆహారం అంటారు  .

అతను ఉదయమంతా  కనిపించడు....సూర్యాస్తమయం తర్వాత చీకట్లు కమ్ముకున్నాక మాత్రమే బయటకు వస్తాడని చెప్పుకుంటారు.

జంగానియాలో మంత్రగాళ్ళు వెలుతురును చుస్తే శక్తులను కోల్పోతారని ఒక నమ్మకం

అర్ధరాత్రి ...స్మశానంలో ఒక కాలుతున్న చితికి సమీపంలో కూచోని కాలుతోన్న శవం వైపు చూస్తూ...

తీశ్మార్...

ఆ...పే....య్

***

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది భార్గవి ...కళ్ళు మూసుకుని ఇయర్ ఫోన్స్ లో జంగానియా గురించిన సమాచారాన్ని వింటున్న భార్గవికి సడెన్ గా తనకు ఈ సమాచారాన్ని పంపిన పావని గొంతు కాకుండా మగగొంతు..అది ఒక వృద్ధుడి గొంతు వినిపించడంతో ఉలిక్కిపడింది.

అంతా చీకటి...రాత్రి పన్నెండు కావస్తుంది...ఆమె భయాన్ని రీసౌండ్ లా వినిపిస్తూ పురాతనకాలంనాటి గోడగడియారం పన్నెండుగంటలు కొట్టింది.ఒక్కోగంట కొడుతుంటే ఒళ్ళు జలదరిస్తుంది.రికార్డు సడెన్ గా ఆగిపోయింది.

మొహమంతా చెమట...ఇన్వర్టర్ వున్న ఫ్యాన్ పనిచేయడం లేదు..ఎవరో కిటికీ దగ్గరి నుంచి పరుగెత్తినట్టు అనిపించింది.ఒక్కగెంతులో కిటికీ దగ్గరికి వెళ్లి కిటికీ తలుపు తెరిచి చూసింది.

ఎవరూ లేరు..

జంగానియాకు సంబంధించిన సమాచారాన్ని పావని ఆడియో టేప్ ద్వారా బార్గవికి పంపించింది.భార్గవి ఆ ఆడియో టేప్ వింటుంది..సడెన్ గా పావని గొంతు బదులు ఒక వృద్ధుడి  గొంతు వినిపించింది... పావని కొన్నిచోట్ల కథలా వివరించి ఆడియోలో పంపించింది.

స్వతహాగా భార్గవి ధైర్యస్థురాలు....

అయినా ఆ క్షణం భయపడింది. ఆత్మల గురించి క్షుద్రశక్తుల గురించి ఎప్పటి నుంచో ఒక డాక్యుమెంటరీ తీయాలని కోరిక బార్గవికి.పావని జంగానియాకు  సంబంధించిన  సమాచారం ఇచ్చింది.అలాగే జంగానియాకు సంబంధించిన అడియో పంపించింది.

అది వింటూ ఉండగానే మధ్యలో ఒక గొంతు..అదీ తొంభైయేళ్లకు పైబడిన గొంతు వినిపించింది.

ఒకవేళ ఇది తన భ్రమ కాదుకదా అనుకుంది.

వెంటనే ఆడియో మొదటి నుంచి వినడం మొదలుపెట్టింది/సరిగ్గా ఇందాక ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడే మళ్ళీ " ఆపేయ్ " అన్న గొంతు వినిపించింది

ఒక్క క్షణం ఏం చేయాలో తోచలేదు..గాలికి కర్టెన్స్ అటూఇటూ ఊగుతున్నాయి..ఒక్కసారిగా ఆ కర్టెన్స్ వెనుక ఎవరో ఉన్నట్టు అనిపించి ఒళ్ళు జలదరించింది.

భయానికి లాజిక్కు అక్కర్లేదు

భార్గవి అటుఇటు పచార్లు చేస్తూ కిచెన్ లోకి వెళ్ళింది.కాఫీ తాగితే తప్ప మైండ్ రేష్ అవ్వదేమో అనిపించింది.వెంటనే కిచెన్ లోకి వెళ్లి షాకైంది...కిచెన్ లో స్టవ్ మీద పాలు మరుగుతున్నాయి..,కాఫీ పొడి డబ్బా పక్కనే వుంది.

తాను కిచెన్ లోకే రాలేదు.పాలు వేడిచేయలేదు.పాల ప్యాకెట్ ఫ్రిజ్ లో వుంది. స్టవ్ ఆన్ చేయలేదు...అయినా స్టవ్ మీద పాలు మరగడం ఏమిటి ? కిచెన్ లోనుంచి బయటకు వచ్చింది .కిచెన్ లోకి వెళ్లాలంటే భయమేస్తుంది.డైనింగ్ టేబుల్ దగ్గరికి వచ్చింది.దాహం వేస్తుంది.వాటర్ జగ్ తీసుకుంది...అందులో వాటర్ లేవన్న విషయం గుర్తొచ్చింది.వెంటనే ఫ్రిజ్ దగ్గరికి వెళ్ళబోయి షాకయింది.వాటర్ జగ్ బరువుగా వుంది.అందులో నీళ్లు నిండుగా వున్నాయి.

చిన్న కేకతో జగ్ జారవిడిచింది,భళ్ళున శబ్దం చేస్తూ జగ్ పగిలిపోయింది.నేలవైపు చూసింది .వాటర్ జగ్ బద్దలైంది. నీళ్లు నేలమీద పడలేదు...

అంటే వాటర్ జగ్ లో నీళ్లులేవా? తాను భ్రమ పడిందా ? భయంతో అనుమానంతో కిచెన్లోకి వెళ్ళింది. మరోసారి షాకైంది. కిచెన్ లో పాలు స్టవ్ మీద లేవు..కాఫీపొడి డబ్బాలేదు...స్టవ్ ఆన్ లోనే లేదు..స్టవ్ వెలగడం లేదు...

మొహమంతా చెమటలు.

ఒక్క పరుగున హాలులోకి వచ్చింది.డైనింగ్ టేబుల్ మీద వాటర్ జగ్ వుంది.నేలమీద క్లీన్ గా వుంది.వాటర్ జగ్ కిందపడి బద్దలైన దాఖలాలు లేవు.

అప్పుడే భార్గవి మొబైల్ రింగ్ అయ్యింది.

ఒక్కఉదుటున మొబైల్ దగ్గరికి వెళ్ళింది.డిస్ ప్లే మీద పావని పేరుచూసి లిఫ్ట్ చేసి " పావని ఎక్కడున్నావ్..అసలు ఏం జరిగిందంటే...? భార్గవి మాటలు పూర్తి కాకుండనే " నేను ఆంటీని ...పావని అమ్మను..పావనికి యాక్సిడెంట్ అయ్యింది i .నిన్ను వెంటనే కలవాలంది.

..మీ ఇంట్లో ఎక్కువసేపు ఉండొద్దని చెప్పమని చెప్పింది...నీ దగ్గర వున్న ఆడియో వెంటనే కాల్చేయమని చెప్పింది ,,స్టార్ హాస్పిటల్ కు వెంటనే బయల్దేరమ్మా..పావని చెప్పిన విషయాలు గుర్తుంచుకో... "

అటువైపు నుంచి పావని తల్లి గొంతు కంగారుగా వుంది.

***

భార్గవి టీపాయ్ మీద వున్న హ్యాండ్ బ్యాగ్ తీసుకుని ఆడియో టేప్

దగ్గరికి వెళ్లేసరికి ఒక్కసారిగా ఆ టేప్ తగలబడిపోతుంది.

ఒక ఉదుటున బయటకు వచ్చి తాళం వేసి కారు బయటకు తీసింది.కారు రోడ్డు మీదికి వచ్చింది.

***

కారు డ్రైవ్ చేస్తున్నా ఇంకా భయం..వణుకు తగ్గలేదు.తాను చూసినదంతా నిజమేనా ? ఒక విధమైన భ్రమలో ఉన్నదా ? ఎప్పుడూ అదేపనిగా ఆలోచిస్తే ఇలాగె ఉంటుందా ? ఆలోచిస్తూ ఉండగానే ఎదురుగుగా రోడ్డుకు ఎవరో అడ్డొచ్చినట్టు అనిపించింది. పరీక్షగా చూసింది..తొంభైఏళ్లు దాటిన వృద్ధుడు పొడవాటి తెల్లగడ్డం....కోపంగా తనవంకే చూస్తూ రోడ్డుకు అడ్డంగా...

అతను అతను అతను

తీశ్మార్...

ఆడియో లో పావని వర్ణించినట్టు సరాసరి జంగానియా నుంచి ఇక్కడికి వచ్చినట్టు...

సడెన్ బ్రేక్ తో కారు ఆపింది...సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల ప్రాణాపాయం తప్పింది...రోడ్డుమీద ఎవరూలేరు ,

అంతా తన భ్రమేనా ?

కారు హాస్పిటల్ ముందాగింది.

***

హాస్పిటల్ లోకి అడుగుపెడుతుంటే భార్గవి కాళ్ళు వణుకుతున్నాయి. స్వతహాగా ధైర్యస్తురాలే కానీ జరుగుతున్న .. జరిగిన సంఘటనలు ఆమెను భయంలోకి నెట్టేశాయి.రిసెప్షన్ దగ్గరికి వెళ్లేసరికి అక్కడ పావని తల్లిగారు కనిపించరు.

" అంటీ పావనికి ఇప్పుడెలా వుంది ? కంగారుగా అడిగింది భార్గవి "
ఇప్పుడిప్పుడే కొద్దిగా స్పృహలోకి వచ్చింది.రాగానే నీకెలా ఉందని నువ్వొచ్చావా ? అని అడిగింది." రూమ్ లోకి షిఫ్ట్ చేసాం " చెప్పింది పావని వున్నా రూమ్ వైపు తీసుకువెళ్తూ

***

చాలా  నీరసంగా వుంది పావని.ఎప్పుడు యాక్టీవ్ గా వుండే పావనిని అలా చూడలేకపోయింది.

" అసలు ఏమైందే ? కంగారుగా అడిగింది భార్గవి

పావని తల్లి వైపు  చూసింది " మీకు మాట్లాడుతూ వుండండి..ఫ్లాస్క్   లో మీకోసం కాఫీ తీసుకువస్తాను " అంటూ తల్లి ఫ్లాస్క్ తీసుకుని బయటకు నడిచింది

" నీకు ఆడియో టేప్ పంపించి నేను తిరిగి కార్ లో వస్తున్నాను..."
అప్పుడు ఏమైందంటే...కళ్ళు మూసుకుంది పావని...ఇంకా ఆ సంఘటన కళ్ళ ముందు కనిపిస్తూ భయపెడుతూనే వుంది . కొన్ని గంటల క్రితం జరిగిన సంఘటన ఆమెకు గుర్తొచ్చింది.కళ్ళ ముందు కనిపించింది.

***

పావని కారు డ్రైవ్ చేస్తుంది.పాటలు వింటూ డ్రైవ్ చేయడం ఆమెకు నచ్చదు.అందుకే కారు లో వున్న ఆడియో ప్లేయర్ ఎప్పుడూ ఖాళీగానే ఉంటుంది.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం,పాటలు వింటూ డ్రైవ్ చేయడం ,పక్కవారితో మాట్లాడుతూ డ్రైవ్ చేయడం లాంటి విషయాలకు ఆమె పూర్తిగా వ్యతిరేకం.యాక్సిడెంట్స్ వీటివల్ల జరుగుతాయని డ్రైవ్ చేసేప్పుడు  మన దృష్టి డ్రైవింగ్ మీద మాత్రమే ఉండాలని చెబుతుంటుంది.

పావని దృష్టి రోడ్డుమీదే వుంది. సరిగ్గా ప్పుడే కారు లో వున్న ప్లేయర్ లో నుంచి ఒక పాత ప్లే అవుతుంది.అదీ పాతతెలుగు పాట " నిను వీడని  నీడను నేను.."అన్న పాత పాట .

ఒక్కక్షణం షాకయింది.తన కారు లో పాట వినిపించడమే..అదీ తను ప్లే బటన్ నొక్కకుండానే... అయినా పాట ఎక్కడిది..పెన్ డ్రైవ్ కూడా కనెక్ట్ అయిలేదు ...

బటన్ ఆటోమేటిక్ గా ఆన్ అయ్యింది.బటన్ ఆఫ్ చేసింది..ఒక్కక్షణం గందరగోళంగా అనిపించిందిఉదయంనుంచి పని అలసట..ముందు ఇంటికెళ్లి స్నానం చేసి వేడివేడి కాఫీ తాగితే కానీ ఈ కన్ఫ్యూజన్ పోదు " అనుకుంది..కారు కొద్ది దూరం వెళ్ళగానే ఆడియో వినిపించసాగింది సిస్టం నుంచి.

" మా గురించి బయటప్రపంచానికి  ఎందుకు చెబుతున్నావ్...ఆ ఆడియో టేప్ ను తగలబెట్టేయమని చెప్పు " అన్న స్వరం వినిపించింది..ఆ స్వరంలో ఆజ్ఞ వుంది..హెచ్చరిక వుంది...సడెన్ బ్రేక్ తో కారాగింది..తాను బ్రేక్ వేయకుండానే..ముందుకు తూలి సీట్ బెల్ట్ ఉండడం వల్ల సేవ్ అయ్యింది...తన కాలు బ్రేక్ మీద లేదు..అయినా కారు ఆగింది..ఎదురుగా చూసింది..ఒక వృద్ధుడు దాదాపు వందేళ్ల వయసులా కనిపిస్తున్నాడు..తీక్షణంగా తనవైపే చూస్తూ రోడ్డు దాటాడు...

భయంతో వణికిపోయింది..ఒక్కక్షణం  తలను వెనక్కి వాల్చింది....తల విదిల్చి కారు ను ముందుకు పోనిచ్చింది.

భయంతో బ్రేక్  మీద కాలేసింది.సడ్సెన్ బ్రేక్ తో కారు ఆగింది....ఎదురుగా కుడివైపు నుంచి వస్తోన్న టెంపోను గుద్దేసి ముందుకు వెళ్లి చెట్టుకు తగిలి ఆగిపోయింది.

***

" నేను కళ్ళు తెరిచి చూసేసరికి హాస్పిటల్ లో వున్నాను.నాకు నీ గురించే భయం వేసింది.ఎందుకైనా మంచిది ఆ టేప్ ను తగలబెట్టేసేయ్ " చెప్పింది పావని.ఇంకా ఆమె భయం తాలూకు హ్యాంగోవర్ లోనే వుంది. భార్గవి జరిగినదంతా వివరంగా చెప్పింది." దీనిని బట్టి చూస్తుంటే అతీతశక్తులు దెయ్యాలు ఆత్మలు నిజంగానే ఉన్నాయని అనిపిస్తుంది " అంది భార్గవి.

" నాకూ అలానే అనిపిస్తుంది.అయినా అవన్నీ మనకెందుకు..నాకు ఎందుకో మొదటిసారి భయం వేస్తుంది.ప్రాక్టికల్  అనుభవం కదా?  అంది. ఆమెలో ఇంకా భయం తగ్గలేదు.ఇంకా తననెవరో వెన్నాడుతున్నారనే భయంతోనే వుంది.

" అయినా నాకెందుకో ఇంకా జరిగినది నమ్మాలని అనిపించడం లేదు " అంది భార్గవి.

" ఇంతా జరిగినా నీకు అనిపించడం లేదా? అడిగింది పావని

:" ఏమో ఇద్దరికీ ఒకేలాంటి అనుభవాలు....అయినాసరే మనం ఒకసారి జంగానియా వెళ్ళొస్తే.." పావని వైపు చూసి అంది భార్గవి

ఆ మాటతో ఉలిక్కిపడింది " ఏం మాట్లాడుతున్నావ్ భార్గవి ..ఇంత జరిగాక కూడా నువ్వు ..?

" ఇంత జరిగింది కాబట్టే వెళదామని అనుకుంటున్నా" అంది భార్గవి.

అప్పుడే వచ్చింది పావని తల్లి.వీళ్ళ మాటలు విన్నది ..వెంటనే తను అంది

" పెళ్లి కావాల్సిన అమ్మాయిలు ఇంకా ఇలాంటి పనులు దెయ్యాల గురించి ఆత్మల గురించి పరిశోధనలు చేస్తే అది మరింత ప్రమాదకరం "

" సరే అంటీ ముందు పావని రెస్ట్ తీసుకోని " ఇక ఆ టాపిక్ పావని తల్లి ముందు తీసుకురావడం ఇష్టం లేక అంది...ఎందుకంటే ఒక తల్లిగా ఆమె భయంలో అర్థం వుంది.

" అంటీ మీరు ఇంటికి వెళ్ళండి బాగా అలిసిపోయారు..నేను క్యాబ్ బుక్ చేస్తాను.పావని దగ్గర నేను ఉంటాను.రేపు ఉదయమే డిశ్చార్జి చేస్తానన్నారు.చేయగానే నేను పావనిని ఇంటి దగ్గర దిగబెడుతాను " చెప్పింది భార్గవి.

" తను కూతురి దగ్గరి ఉండి చేసేది లేదు.పైగా భార్గవి కూడా ఉంటానని అన్నది.అందుకే వెంటనే సరేనంది "

భార్గవి క్యాబ్ బుక్ చేసింది .అయిదే నిమిషాల్లో క్యాబ్ వచ్చింది.క్యాబ్ వెళ్లేవరకూ ఉండి భార్గవి పావని దగ్గరికి వచ్చింది.

అర్థరాత్రి కావడం మూలాన హాస్పిటల్ లో పెద్దగా రద్దీ లేదు.రిసెప్షనిస్ట్ ఓ కునుకు తీద్దామనుకున్నది. అలాగే టేబుల్ మీద ఒరిగిపోయింది.తల పెట్టి.

" చెప్పు పావని ఏం చేద్దాం ? భార్గవి అడిగింది పావనిని.

ఆ క్షణం పావని దగ్గర కూడా సమాధానం లేదు.ఏ మాత్రం ఊహించని సంఘటన జరిగింది.ఎలా రియాక్ట్ కావాలో కూడా తెలియడం లేదు

" నాకూ ఏమీ తోచడం లేదు..ఇంకా భయం తగ్గనేలేదు.అమ్మ ఎక్కడ భయపడుతుందేమోనని భయాన్ని అణిచిపెట్టుకున్నాను " చెప్పింది పావని.

" నిజమే పావని.పరిస్థితి అలాంటిది...,కానీ చంద్రలేఖ గురించే ఆలోచిస్తున్నాను...ఆరోజు చంద్రలేఖ వెళ్తూ అన్న మాటలు గుర్తున్నాయి. .,మళ్ళీ మిమ్మల్ని కలుస్తానో లేదో.." అన్నది తన పరిస్థితిని చూసి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dark+Avenue**

* * *